క్లుప్తంగా

నేడు మండల స్థాయి క్రీడాపోటీలు

కోడేరు: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల ఆవరణలో గురువారం మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడాపోటీలు నిర్వహిస్తునట్లు ఎంఈఓ భాస్కర్‌శర్మ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు హాజరుకావాలని కోరారు.

రేపు కంటి వైద్య శిబిరం

దోమలపెంట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రాములమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకుడు కటకం వెంకటేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, ఆపరేషన్లు చేయిస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని మెడివిజన్ ఐ కేర్ సెంటర్ వైద్యులు కంటి పరీక్షలు చేస్తారని వివరించారు. శిబిరాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



పెద్దకొత్తపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న కల్లు దుకాణాల వద్ద కల్లు దుకాణం యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్‌ఐ సతీష్ సూచించారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో కల్లు గీత సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల దర్యాప్తునకు దోహదం చేస్తాయన్నారు. మండల గీతా కార్మికుల సంఘం నాయకులు సాయికుమార్ గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, భరత్‌గౌడ్, రవీందర్‌గౌడ్, అశోక్‌గౌడ్, సత్యంగౌడ్, సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



కల్వకుర్తిరూరల్: మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన వెంకట్‌నారాయణ మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఉప్పల వెంకటేష్, మాజీ సర్పంచ్ జంగయ్యలు రూ.20 వేలు ఆర్థికసాయం అందజేశారు. గణేష్, కిషోర్, రమేష్, నరేష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మండలంలోని నాగులపల్లికి చెందిన జోగు చిన్నస్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరపాగ కిరణ్‌కుమార్, ఆంజనేయులు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు.

విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటునిస్తున్నాం

పెద్దకొత్తపల్లి: విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటునిస్తున్నామని బయోస్టాండ్ కంపెనీ ప్రతినిధి విజయ్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని గంట్రావుపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున జై హనుమాన్ ట్రేడర్స్ యజమాని రాఘవేందర్, బయోస్టాండ్ కంపెనీ ఉద్యోగులు అందజేశారు. అనంతరం విజయ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా విద్యార్థులకు ఆర్థిక చేయూతనిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి సాయితేజ, హెచ్‌ఎం భాస్కర్‌రావు, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెరువులు, కుంటలు నింపాలి

ఉప్పునుంతల: మండలంలోని చెరువులు, కుంటలను కేఎల్‌ఐ నీటితో నింపాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ ఏడాది ఇప్పటివరకు వర్షాలు లేక చెరువులు, కుంటల్లో నీరు రాలేదని ఆయన తెలిపారు. చెరువుల ఆయకట్టు పొలాల్లో వరినాట్లు వేసుకొని నీళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పంటలు ఎండిపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వ్యక్తిగత శుభ్రతతో ఆరోగ్యం



చారకొండ: వ్యక్తిగత శుభ్రతతో ఆరోగ్యం కలుగుతుందని వైద్యాధికారి మంజుభార్గవి అన్నారు. బుధవారం మండలంలోని జూపల్లిలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ, గర్భిణుల రిజిస్టర్లు, వ్యాక్సినేషన్‌ను పరిశీలించారు. అనంతరం బాలింతలు, గర్భిణులతో మాట్లాడారు. ఏఎన్‌ఎంలకు, ఆశాకార్యకర్తలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. చారి, అలివేలు, సనా, వాలియా, రజియా ఉన్నారు.



కల్వకుర్తి మండలం మార్చాలలో బోనాలతో వస్తున్న మహిళలు



ఉప్పునుంతల మండలం జప్తీ సదగోడులో..

ఆధ్యాత్మికతతో ప్రశాంతత



వెల్దండ మండలం కంటోనిపల్లిలో..



చారకొండ బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

చారకొండ: ఆధ్యాత్మికతతో ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మర్రిపల్లిలో పోచమ్మ బోనాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చారకొండలో ఎమ్మెల్యే హాజరై అమ్మవారిని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. నాయకులు వెంకట్‌గౌడ్, బాల్‌రాంగౌడ్, లక్ష్మణ్, గణేష్‌గౌడ్, నరేష్ నాయక్, జేసీబీ వెంకటయ్య గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని కంటోనిపల్లి, చెదురుపల్లి, కొట్ర తదితర గ్రామాల్లో పోచమ్మ, ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. సకాలంలో వర్షాలను కురిపించి పాడిపంటలను కాపాడాలని వేడుకున్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంతో పాటు మార్చాల, తర్నికల్లో బుధవారం భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. బాణాసంచా కాలుస్తూ, డప్పు వాయిద్యాలు మధ్య గ్రామస్తులు నృత్యాలు చేశారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంతోపాటు మండలంలోని జప్తీ సదగోడులో బుధవారం సాయంత్రం గ్రామస్తులు బోనాల ఉత్సవాలను నిర్వహించారు. బోనాలను పూలతో అలంకరించారు. మహిళలు ఊరేగింపుగా కోట మైసమ్మ, బొడ్రాయి వద్దకు చేరుకున్నారు. అనంతరం గ్రామ శివారులోని పోచమ్మ గుడి వద్దకు చేరుకొని బోనాలతో ప్రదక్షిణలు చేశారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కొంతమంది రైతులు పెంచిన మొలకల బుట్లను పోచమ్మ అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించారు.

ఎస్‌ఓ పనితీరుపై విచారణ చేపట్టాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: బిజినేపల్లి మండలం వట్టెం కేజీబీవీ పాఠశాల ఎస్‌ఓ పనితీరుపై ఏసీబీ అధికారులు విచారణ చేపట్టాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ వట్టెం కేజీబీవీలో పనిచేస్తున్న డే వాచ్‌మెన్, ఇద్దరు వంట సహాయకులను అక్రమంగా పనుల్లో నుంచి తొలగించడం అన్యాయమన్నారు. వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కేజీబీవీ ఎస్‌ఓ అవినీతి, అక్రమాలు వర్కర్లకు తెలియజేయడంతో ఉద్దేశ్యపూర్వకంగా వారిని పనుల నుంచి తొలగించినట్లు ఆరోపించారు. ఉన్నతాధికారులు విచారణ చేసినా ఇప్పటికీ ఎస్‌ఓపై చర్యలు తీసుకోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధం పర్వతాలు, నాయకులు రాజ్‌కుమార్, సుమలత, వెంకటయ్య, బాధితులు జ్యోతి, శాంత, లక్ష్మిలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా



ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తిరూరల్: నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ భరోసా ఇచ్చారు. బుధవారం మండలంలోని మార్చాలలో కార్యకర్త రామస్వామి, జిల్లెల్ల గ్రామంలో వెంకట్‌నారాయణలు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బాధిత కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మార్కెట్ మాజీ చైర్మన్ విజయ్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, జంగయ్య, రాజు, పాండు గౌడ్, శేఖర్‌రెడ్డి, లింగం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కృషి

బల్మూర్: గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండలంలోని తుమ్మన్‌పేట నుంచి లక్నారం వరకు నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ రోడ్లను నిర్మించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. అర్హులందరికీ రుణమాఫీ చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ, నాయకులు రాంప్రసాద్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, కాశన్నయాదవ్, మశన్న, రమేష్, శ్రీనివాస్, అశోక్, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ల రాకపోకలను అడ్డుకున్న గ్రామస్తులు

లింగాల: అధిక లోడ్‌తో గ్రామాల మధ్య నుంచి వెళ్తున్న టిప్పర్లను అడ్డుకున్న ఘటన బుధవారం మండలంలోని కోమటికుంటలో చోటు చేసుకుంది. పెద్దకొత్తపల్లి మండలంలో జరుగుతున్న రోడ్ల పనులకు అవసరమైన కంకరను తరలించే టిప్పర్లు కోమటికుంట, దత్తారం గ్రామాల గుండా వెళ్తుండటంతో రోడ్లు దెబ్బతింటున్నాయని స్థానికులు ఆరోపించారు. చిన్నారులు, విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున టిప్పర్లను అడ్డుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇతర మార్గాల ద్వారా టిప్పర్లను తీసుకెళ్లాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అమరవీరులకు నివాళి

కొల్లాపూర్: విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పోరాటంలో అమరులైన వారికి బుధవారం సీపీఎం నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ మాట్లాడారు. 2000 సంవత్సరంలో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో బషీర్‌బాగ్‌లో చేపట్టిన విద్యుత్ ఉద్యమాన్ని అణిచివేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం పాశవికంగా చేసిన కాల్పులలో కొందరు ప్రాణాలు కోల్పోగా, చాలామంది తీవ్రంగా గాయపడ్డారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దశరథం, సలీం, సురేందర్ తదితరులున్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

తాడూరు: షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని కోరుతూ బుధవారం డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ అర్హులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్‌అలీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు ఆంజనేయులు, రాజు, రామచంద్రయ్య, పర్వతాలు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సామూహిక వన భోజనాలు



లింగాల: మండలంలోని అంబట్‌పల్లిలో ముస్లింలు బుధవారం వనప్రవేశం(ఆకార్ చార్షంబా), వన భోజనాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముస్లిం కుటుంబాలు గ్రామ శివారులో ఉన్న సయ్యద్ పీర్ల దర్గా దగ్గరకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడే వంటా వార్పు చేసుకొని సామూహిక వన భోజనాలు చేశారు. ఆడుతూ, పాడుతూ సరదాగా గడిపారు. కార్యక్రమంలో షేక్ మానాన్, చాంద్‌పాషా, ఖాజా, అజీమ్, హుస్సేన్, సుల్తాన్, మన్సూర్, మన్నన్, సమీద్, మహమూద్ మజీద్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు



ఫిరట్వానిపల్లిలో శ్రీకృష్ణ విగ్రహ ఊరేగింపులో కోలాటం ఆడుతున్న మహిళలు



లింగాలలో కృష్ణుడి వేషధారణలో యువకులు

లింగాల: మండల కేంద్రంలోని కోదండరామాలయంలో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. రాధాకృష్ణుడి వేషధారణలో చిన్నారులు అలరించారు. ఉత్సాహంగా చిన్నారులు ఉట్లు కొట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ పూజారి భాస్కర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని ఫిరట్వానిపల్లిలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి ప్రతిమని ఊరేగించారు. భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఆంజనేయులు, కృష్ణయ్య, చంద్రశేఖర్, మల్లయ్య, రేణమ్మ పాల్గొన్నారు.

చారకొండ: మండలంలోని సిర్సనగండ్లలో శ్రీకృష్ణాష్టమి వేడులకు బుధవారంతో ముగిశాయి. దేవాలయం అర్చకులు ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. పొచమ్మ, శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామశర్మ, ఏఓ ఆంజనేయులు ఆలయ అర్చకులు తదితరులు ఉన్నారు.

వంగూర్: మండల కేంద్రంలో కొలువు దీరిన గెల్వాలంబమాత ఉత్సవాలు బుధవారం ముగిశాయి. ఐదు రోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు, గండదీపాలు సమర్పించారు. ఆలయం చుట్టు ఎడ్లబండ్లు, వాహనాలతో ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. బాలబాలికలు రాధాకృష్ణా వేషధారణలో అలరించారు. ఉత్సాహంగా ఉట్ల కార్యక్రమం కొనసాగింది. అనంతరం మహామంగళరాతితో ఉత్సవాలను ముగించారు.



సిర్సనగండ్లలో..



వంగూర్‌లో..

అధికారుల సమన్వయలోపం

మన్ననూర్: మన్ననూర్‌లో అర్హులైన మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణం ఇచ్చేందుకు రూ. కోటి మంజూరు చేసింది. ఈ క్రమంలో బుదవారం రైతువేదిక ప్రాంగణంలో మహిళా గ్రూపులకు బ్యాంకుల ద్వార వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్లు సంబంధిత అధికారులు, సిబ్బంది కొన్ని మహిళా గ్రూపులకు మాత్రమే సమాచారం ఇచ్చారు. అధికారుల సమన్వయ లోపం కారణంగా కొందరు మహిళలు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. ఈ విషయం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దృష్టికి వెళ్లడంతో ఆయన ఐకేపీ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. అచ్చంపేటలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు ఐకేపీ అధికారులు గురువారం రావాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం కార్యక్రమం అర్థాంతరంగా వాయిదా వేశారు. దీంతో మహిళలు ఉదయం నుంచి పస్తులు ఉండి ఆకలితో ఇంటికి వెనుదిరిగారు.

బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

అమ్రాబాద్: పంటల రుణాల రెన్యూవల్‌లో దళారులు రైతులను ఇబ్బందులకు గురిస్తున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగంగిశెట్టి నాగరాజు అన్నారు. బుధవారం అమ్రాబాద్ ఎస్‌బీఐ ఎదుట పంట రుణమాఫీపై రైతుల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. రెన్యూవల్ కోసం అధిక సంఖ్యలో రైతులు రావడంతో పైరవీకారుల పెత్తనం అధికం అయ్యిందని ఆరోపించారు. రుణమాఫీపై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. బీజేపీ అధ్యక్షుడు గోలిరాజు, నాగేష్ హరీష్‌గౌడ్, జగన్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

బ్రహ్మకుమారీల శాంతిమార్గం గొప్పది



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

కల్వకుర్తి: బ్రహ్మకుమారీలు అనుసరిస్తున్న శాంతిమార్గం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్రహ్మకుమారీలు ఎమ్మెల్యేకు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ నాయకులకు రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. బ్రహ్మకుమారీల సంస్థ ఉద్దేశ్యం, కార్యకలాపాల గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ బ్రహ్మకుమారీల జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ప్రతిరోజు ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బ్రహ్మకుమారీలు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 405 ప్రభుత్వ కళాశాలల్లో 1654 మంది అతిథి అధ్యాపకులు పనిచేస్తున్నారని సకాలంలో వేతనాలు రాక ఇబ్బందులకు పడుతున్నారని వివరించారు. నాయకులు అభిషేక్, అరుణ్, సాయిరాం, పర్వీష్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్(బిజినేపల్లి): మండలంలోని పాలెం గ్రామానికి చెందిన గోవిందు, మన్యం మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

రోడ్లను శుభ్రం చేయించిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్..



మర్రిపల్లిలో వీధిరోడ్డును శుభ్రం చేయిస్తున్న ఎంపీఓ నారాయణ

ఉప్పునుంతల: మండలంలోని మర్రిపల్లి వెంకటేశ్వర కాలనీలో నెలకొన్న సమస్యలను 'పిచ్చి మొక్కలను తొలగించండి' అనే శీర్షికతో బుధవారం వార్త ప్రచురితం అయ్యింది. ఈ మేరకు ఎంపీడీఓ మోహన్‌లాల్ స్పందించి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఎంపీఓ నారాయణ గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్‌తో కలిసి వెంకటేశ్వర కాలనీలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో కాలనీలోని వీధి రోడ్ల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. వీధిరోడ్లను శుభ్రం చేయడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

నిబంధనలు ఉల్లంఘించొద్దు

అచ్చంపేట: రోడ్డు నిబంధనలు ఉల్లంఘించొద్దని సీఐ రవీందర్ అన్నారు. బుధవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రిజిస్ట్రేషన్ లేని ద్విచక్ర వాహనాలు, త్రీవీలర్, ట్రాక్టర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అచ్చంపేట వాహనానికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని కోరారు.

వాహనాల తనిఖీ



మన్ననూర్: శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న చెంచు లక్ష్మి రెస్టారెంట్ ఎదుట బుధవారం అమ్రాబాద్ ఎస్‌ఐ రమేష్, సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, వాహనం ఇన్సురెన్స్ తదితర ధ్రువపత్రాలను పరిశీలించారు. వాహనదారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

నందివడ్డెమాన్‌లో వైద్య శిబిరం ఏర్పాటు



నాగర్‌కర్నూల్ (బిజినేపల్లి): మండలంలోని నందివడ్డెమాన్‌లో బుధవారం రుద్ర హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 300 మందికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది రాజేష్, చిన్న కృష్ణారెడ్డి, హనుమంత్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్లకు చెందిన యువతి అక్షయ మంగళవారం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఎంతకి తిరిగిరాకపోవడంతో బంధువులు, తెలిసిన వాళ్ల ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలువలేదు. దీంతో యువతి తల్లి పార్వతమ్మ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ హృషికేష్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోడేరు: మండలంలోని తీగలపల్లి సబ్‌స్టేషన్‌లో 33/11కేవీ పనుల కారణంగా గురువారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాకేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనుపల్లి, తీగలపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

బీఎల్‌ఓలకు శిక్షణ

పెద్దకొత్తపల్లి: పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ వెంకటేశ్వర్లు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకుల నుంచి ఓటరు దరఖాస్తులను స్వీకరించాలన్నారు. ఆయా వార్డులలో కుటుంబ సభ్యులంతా ఒకే వార్డులో వచ్చే విధంగా బీఎల్‌ఓలు ఓటరు నమోదును చేపట్టాలని ఆయన సూచించారు. ఓటరు జాబితాలో తప్పొప్పులను సరిచేయాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు

కొల్లాపూర్ రూరల్: మండలంలోని సింగోటం గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు అయినట్లు మాజీ సర్పంచ్ ఇమిడిశెట్టి వెంకటస్వామి తెలిపారు. బుధవారం సింగోటంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కృషితో రూ.1.43 కోట్లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

... Gaddameedi Lavanya W/o Gaddameedi Sudershan, aged 24 years, Occ: House wife - Applicant borrower / property holder Gaddameedi Sudershan S/o G.Jangaiah, aged 30 years, Occ: Business R/o H.No 3-2, Marepally Village, Thimmajipet Mandal, Nagarkurnool Dist-co-Applicant ...

... All that the part and parcel of house No. 3-2 total extent 314.66 sq.yards, Wood roof plinth area 720 sq.fts., situated at Marepally Village, Thimmajipet Mandal, Nagarkurnool Dist.

... : East: Gram Panchayath road, West: open place of Gaddameedi Chinna Ramulu, North: House of Yedira Masamma, South: CC road

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

... Gandham Bhaskar S/o Gandham Chennaiah, aged 48 years, Occ: Govt. Employee, Applicant /Borrower Gandham Hepsibha W/o Gandham Bhaskar, aged 47 years, Occ: House wife, R/o H.No. 1-134, Ambedkar nagar, Pebbair town & Mandal, Wanaparthy Dist. - Co- Applicant/property holder ...

... All that the part and parcel of house open Plot total extent 198.6 sq.yards, (166.06 sq.meters) in sy.no. 334/A/1, 333/E/2 situated at Pebbair Municipal shivar, Wanaparthy Dist.

... : East: 20ft road, West: House of Gandham Bhaskar, North: open place of Gandham Shiva Kumar, South: remaining open place of Gandham Bhaskar

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

